నాటక న్యాసాలు

# యవనిక

డా॥ పెద్ది రామారావు



# యవనిక

## నాటక వ్యాసాలు

డా॥ పెద్ది రామారావు

Published by

TEAT

Trust for Education, Arts and Technology

**YAVANIKA**
**Dr. Peddi Rama Rao**

First Edition : December, 2015

© Author

ISBN : 978-93-5104-551-9

Copies : 1000

Composing
Pavan Graphics
9490146218

Cover Painting
Anantu Chintalapalli

Book Design
Brahmam Bhavana Grafix
Hyderabad, @ 9848254745

Printed at
R & R Impressions,
Balkampet, Hyderabad.

For Copies
All branches of Navachetana Book House.
Navodaya Book House, Kachiguda, Hyderabad.
Prajasakthi Book House, Chikkadpally, Hyderabad.

Price : Rs. 200/-
$ 10/-



"అమ్మా... నను కన్నందుకు విప్లవాభివందనాలు"

# ముందుమాట

నాకూ నాటకానికీ పేగుబంధమేదో వున్నట్టే అనిపిస్తుంది. ఇంతకంటే ఎక్కువ ఆదాయాన్నీ, కీర్తినీ అందించే కళాప్రక్రియలూ, రచనాప్రక్రియలూ అనేకం వుండగా, నాటకాన్నే పట్టుకొని ఊగులాట్టం వెనుక బలమైన జన్యుకారణాలే వున్నాయి. ఋతురాగాలు పూర్తయ్యాక మంజులానాయుడు గారు మరో మెగా సీరియల్ రాసిపెడతావా అని అడిగితే, 'లేదూ నాకెందుకో మనసంతా నాటకాలమీదనే వుందీ' అన్నప్పుడు ఆవిడ చూసిన చూపు ఇప్పటికీ గుర్తుంది. 'నువ్వు వుండాల్సింది యూనివర్సిటీలో కాదు, సినిమాల్లో' అని బావమరిది అరిచి గీ పెట్టినా ఆ క్షణానికి అలాగే అనేసి అక్కడ్నుంచి మెల్లగా జారుకున్న సందర్భాలూ ఇప్పటికీ తారసపడుతూనే వున్నాయి. నాటకాన్ని నేను కేవలం ఒక కళాప్రక్రియగానే చూసినట్టయితే చాలామంది లానే తేలిగ్గానే దాని మత్తులోనుంచి బయటపడి వుండేవాడ్నేమో! నాటకరంగంలో కృషి చేయడం, యూనివర్సిటీ చట్రంలోనే ఒక కొత్త తరాన్ని తయారుచేయడం నా సామాజిక బాధ్యతగా అనిపిస్తుంది. కళలూ, సాహిత్యం ఎంత ఆదరణకు నోచుకుంటే సమాజం అంత ఆరోగ్యంగా వుంటుందని బలంగా నమ్ముతున్నాను. అందుకే నాటకాల పనిలో, బోధనలో అనుక్షణం ఇంత ఆనందాన్నీ, ఆత్మసంతృప్తినీ పొందగలుగు తున్నాను.

రంగస్థలంతో ఇంత గాఢమైన ప్రేమ నాకు జన్మతః వచ్చింది. మా తాతయ్య వెంకటేశ్వర్లు, చిన తాతయ్య రామసుబ్బయ్య మావూరి హీరోలు, నాటక కళాకారులు. ఇక మా అమ్మమ్మ, నాయనమ్మల గురించి చెప్పనక్కర్లేదు. ఊళ్ళోకి కళాకారులు ఎవరొచ్చినా మా ఇంట్లో ఆతిథ్యం స్వీకరించకుండా వెళ్ళేవారు కాదు. అదే నాకు పునాది. ఆ పునాదులు శ్రీలక్ష్మిని పెళ్ళిచేసుకోవటంతో మరింత బలపడ్డాయి.

ఈ సంకలనంలో వున్న వ్యాసాలన్నీ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో ప్రచురితమైనవి. కొన్ని నేను నడిపిన 'యవనిక'లో ప్రచురింపబడ్డాయి. ఎప్పుడో రాసిన కొన్ని వ్యాసాలు మరలా ఇప్పుడు చదువుతున్నప్పుడు, అంతగా ఆవేశపడాల్సిన అవసరం లేదేమో అనిపిస్తోంది. ఆవేశం మంచిదేగానీ ఆ ఆవేశాన్ని వ్యక్తం చేయడానికి వాడిన కొన్ని పదాలు నాకే అభ్యంతరకరంగా అనిపించాయి. అయినా వాటిని యథాతథంగానే ఈ సంకలనంలో చేర్చడం జరిగింది. వయసుతో పాటు రచయిత పరిపక్వత పెరగటం లేదా తగ్గటం లాంటి విషయాలు పాఠకులకు తెలియడం మంచిదని ఈ సంకలనాన్ని ఇటీవలి వ్యాసాలతో ప్రారంభించి వెనక్కి వెళ్ళాను.

నా వ్యాసాలు ఇష్టపడే పాఠకులు వేలసంఖ్యలోనే ఉన్నారన్న విషయం నాకు ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వ్యాసాల ద్వారా అర్థమైంది. ఆ వ్యాసాల్లో కొన్ని వసంతక్క (వేమన వసంతలక్ష్మి) పోరు పడలేక రాసినవే! అక్కా... థ్యాంక్యూ!

నా అనేక వ్యాసాలకి మొదటి పాఠకులు పిన్నమనేని మృత్యుంజయరావు గారు. ముఖచిత్రం రూపొదించింది అనంత్. ప్రచురించింది సజయ, రమేష్‌లు. నన్ను ముప్పుతిప్పలు పెట్టి ముందుమాట రాసిన రాజీవ్ వెలిచేటి. వీళ్ళందరికీ కృతజ్ఞతలు చెప్పాలని వున్నా, చెప్పి దూరం జరపడం ఇష్టం లేదు. నాకు కొండంత బలం విద్యార్థులు. వారినీ, నా జీవితాన్ని అనుక్షణం ఆనందమయం చేస్తున్న కుటుంబ సభ్యులనీ, స్నేహితులందరినీ గుర్తు చేసుకుంటూ...

మీ
పెద్ది

# ఇచ్చోటనే గదా...

మొత్తం తెలుగు నాటకాన్నే కొత్త బాణీలో ఆడించాలని రెండు దశాబ్దాలుగా రామారావు చేస్తున్న అల్లరికీ ఆగానికీ సాక్ష్యం ఈ "యవనిక".

"నేను డైలాగు మాత్ర విభవనైయున్నాను" అని దీనంగా దేబిరిస్తున్న తెలుగు నాటకాన్ని "నిజముగా నీవద్ద ఏమియును లేదా" అని గద్దించి నిలదీస్తుందీ పుస్తకం.

ఓ యాభై యేళ్ళ క్రితపు యువతరపు ఊపుని పడికట్టు ఫార్ములాలుగా మార్చి వాటి కాపీల కాపీల కాపీలుగా నడుస్తున్న నాటక ప్రయోగాల్ని నిర్మొహమాటంగా ఛీకొట్టి కొత్త ప్రయత్నాల్ని ఆహ్వానిస్తుందీ పుస్తకం.

ఆటనీ, పాటనీ, రంగుల రంగ విన్యాసాన్నీ ఈసడించుకుని, సమకాలికత పేరున తన "సందేశాలూ", "వాక్శుద్ధీ" మాత్రమే నిత్యమని సంభావించి తన మోహంలో తాను పడిపోయిన మధ్య తరగతి సాంఘిక నాటకం అందులోంచి బైటికి రాలేదు. మారుతున్న తెలుగు సమాజం పెంచి పోషించిన సాహిత్యానికీ, సాంస్కృతిక రూపాలకీ దూరంగా తను గీసుకున్న గిరిలో నిలబడిపోయింది ఎక్కువ శాతం తెలుగు నాటకం.

ఇట్లాంటి నాటకరంగంలో ఎందుకు తిప్పలు పడటం? హాయిగా కవిత్వమో, కథలో రాసుకుంటే సంతృప్తీ, కీర్తితో బాటు నీ బాధనీ, పెనుగులాటనీ అర్థం చేసుకునే, పంచుకునే పదిమంది సహృదయులు దొరకవచ్చు. సినిమాల్లోకో, టీవీలోకో పోతే పేరుతో బాటు డబ్బులు కూడా దక్కచ్చు.

వాటన్నిటిలో అడుగుపెట్టి కూడా మళ్ళీ నాటకంలోకే వచ్చి కలబడడం

రామారావులోని మొండితనానికి నిదర్శనం. అలా చేయడానికి సమాజపు భవిష్యత్తు మీద బోలెడంత ఆశావాదం, మనుషుల మీద చాలా నమ్మకం, నాటకం మీద వల్లమాలిన ప్రేమా ఉండాలి. ఇవన్నీ రామారావు దగ్గర వున్నాయని ఈ వ్యాసాలు చదివితే అర్థమవుతుంది.

అందుకే అతను విమర్శించేటప్పుడూ, మెచ్చుకునేటప్పుడూ కూడా పెద్దా, చిన్నా చూడడు, అందులో వ్యక్తిగతమేమీ వుండదు. ఆయన ఏ సంస్థ కోసం అరవ చాకిరీ చేశాడో దాన్ని నిర్మొహమాటంగా తిట్టినా, గరిమెళ్ళ రామ్మూర్తిగారి నిస్వార్థ సేవ గురించి గద్గదంగా రాయడం ఒక ఉదాహరణ.

ఈ మధ్యకాలంలో రామారావు రాసిన పద్యనాటక మహానటుల జ్ఞాపకాలు చాలామందికి కళ్ళనీళ్లు తెప్పించాయి. విడిగా చదివితే అవి అందమైన జ్ఞాపకాల నోస్టాల్జియాలాగే అనిపించవచ్చు. ఈ సంకలనంలో వాటి అంతరార్థం బయటపడుతుంది. నాటకం అనేది ఎంత లోతైన, గాఢమైన అనుభూతిని ఇవ్వగలదో ఈ వ్యాసాలు గుర్తుచేస్తాయి. ఆ అనుభవపు దరిదాపులకైనా చేరడానికి మన నాటకాలు కనీస ప్రయత్నమైనా చేస్తున్నాయా అనే ప్రశ్న లేవనెత్తుతాయి. బహుశా ఇన్నేళ్ళ వ్యాసాలతో, ప్రయత్నాలతో పెద్ది రామారావు వెదుకుతున్నది నాటకానికి మాత్రమే వున్న ఈ అద్భుతశక్తిని ఉర్రూతలూగించే ఆ అనుభవాన్ని, కనిపిస్తున్న, వినిపిస్తున్నదానికి అతీతంగా మనకే తెలియని మనలోని ప్రపంచాలని వెలిగించే ఆ ఇంద్రజాలాన్ని.

"ఇచ్చోటనే గదా....."

- రాజీవ్ వెలిచేటి

డిపార్ట్‌మెంట్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

# విషయసూచిక


1 హరిశ్చంద్రుడూ చనిపోయాడు .................................. 11

2 సినిమా నాటకాలు ...................................... 17

3 రామబంటు లక్ష్మణుడు .................................. 28

4 ఇప్పుడు వీస్తున్న గాలి .................................. 34

5 హరిశ్చంద్రుడు అబద్ధం చెప్పాడు .............................. 39

6 జూలియట్ పెళ్ళికి వెళ్ళొచ్చాం .................................. 47

7 రచన ముందా! ప్రదర్శన ముందా! ............................ 53

8 ఎకనమిక్ హిట్మాన్ .................................... 58

9 దాచేస్తే దాగని 'నాటకం' .................................. 63

10 పద్యనాటక ఘనాపాటి పీసపాటి ............................ 68

11 పురాతన చీకట్లో కొత్తవెలుగు ................................ 71

12 రంగస్థలం మీద తెలుగు కథ/నవల .......................... 76

13 నాటకాల సర్కస్ ...................................... 86

14 మన ప్రసాదమూర్తి ...................................... 90

15 ఉన్నతవిద్యలో లలితకళలు .................................. 93

16 గోల్డెన్ జ్ఞాపకాల త్రెషోల్డ్ .................................. 100

17 రాలిపోయిన రంగస్థల తోటమాలి ............................ 110

18 బోధనలో నాటకీయత ........................................... 112
19 నాటకోత్సాహం నీరుగార్చిన 'నీరసరంజని' ................. 119
20 నాటకాన్ని మరచి ఏమిటీ సాహిత్య నాటకం ............................124
21 తిరోగమనం వైపు తీసుకుపోతున్న పోటీలు ............. 129
22 ఆధునిక తెలుగునాటకం విలాసం-విలాపం ............. 138
23 బోయి భీమన్న నాటకాల్లో సంభాషణాచాతుర్యం....... 155
24 సమకాలీన నాటకరంగం ప్రజా జీవన ప్రతిబింబం... 162
25 ఒక రోజు సంబరమేనా? ... ...................................... 166
26 వీధినాటకం - రామనాథం ఆయుధం!.................... 169
27 అస్తమించని హాష్మీ ................................................. 174
28 అంకిత భావానికి అద్భుత సన్మానం......................... 178
29 ఆంధ్రా ప్యారిస్‌కి శర్మగారి కానుక ........................... 181
30 పద్యగాన పరిశోధకుడు సమయం వీర్రాజు ..............184
31 మరోదారి లేదా?........................................................187
32 అస్తిత్వం కోసం అనవసర విమర్శలు ......................... 191
33 పమిడిముక్కల సింహగర్జన ...................................... 194
34 కారంత్ చెక్కిన 'సురభి' శిల్పం - భీష్మ.................. 197

# 1

# హరిశ్చంద్రుడూ చనిపోయాడు

*"అలా అంచలంచలుగా ఊళ్ళు దాటుకుంటూ బాటలు విడిచీ పేటలు గడిచీ నాగేశ్వరరావు ఒక అరగంట క్రితమే చిలకలూరిపేటకు చేరుకున్నాడని చెప్పుకొచ్చాడు. ఒకవేళ వచ్చినా వేదిక ఎక్కగలడా? ఎక్కినా పాడగలడా? తెలియదు. పద్యనాటకం పత్తిపంట లాంటిది. దేనికీ గ్యారెంటీ ఉండదు."*

పండగ సెలవులకు ఇంటికెళ్ళాను. చిలకలూరిపేటకి దగ్గర్లోని ఒక పల్లెటూళ్ళో చీమకుర్తి నాగేశ్వరరావు నాటకం ఉందని తెలిసి, రాత్రి అన్నాలు తిని నేనూ, అన్నయ్య, నాన్న బయల్దేరి వెళ్ళాం. గతుకుల రోడ్డు మీద చిమ్మచీకట్లో మన్ను తిన్న పాములా కదుల్తోంది మా మోపెడ్. మేం వెళ్ళేసరికి వారణాసి సీను కూడా అయిపోతుందేమో అని నా టెన్షన్. క్రిస్మస్ సందర్భంగా మాలపల్లెలో హరిశ్చంద్ర నాటకం ఆ రోజు. ఊరి పొలిమేరలకు చేరుకునేసరికి మైకులో ఎనౌన్స్‌మెంటు వినిపించింది చీమకుర్తి నాగేశ్వరరావు ఇంకో అరగంటలో స్టేజి ఎక్కుతాడని. హమ్మయ్య అనుకున్నా. అప్పటికే రాత్రి పది దాటింది. ఊరి మధ్యలో ఎద్దుల బండ్లతో ఏర్పాటు చేసిన రంగస్థలం. చుట్టూ వందల మంది జనం. నాటకం ఇంకా మొదలవ్వలేదు. ఎందుకంటే చీమకుర్తి రాలేదు. ఐదు

నిముషాలకొకసారి ఎవడో ఒకడు స్టేజి ఎక్కి మరో పది నిముషాల్లో నాగేశ్వరరావు వచ్చేస్తున్నాడని, రాగానే నాటకం మొదలవుతుందని ఎనౌన్సుమెంట్లు.

నేను ఎనిమిదో, తొమ్మిదో చదువుతున్న రోజుల్లో మొదటిసారి మా ఊళ్ళో చీమకుర్తి నాగేశ్వరరావు నాటకం చూశాను. భలే నచ్చాడు నాకు. డి.వి. సుబ్బారావు, కె.వి. రెడ్డిలాంటి మహామహుల్ని కూడా హరిశ్చంద్ర పాత్రలో చూశాను కానీ బహుశా చిన్న వయసు కావడం వల్లనో ఏమో వాళ్ళకంటే నాకు నాగేశ్వరరావే గొప్పగా అనిపించాడు. అయితే మర్నాడు పొద్దున ఇంటి ముందు బండల మీద కూర్చుని ఊరి జనం చీమకుర్తిని ఛీ కొడుతూ మాట్లాడుతుంటే నాకు కొంచెం బాధగా అనిపించింది. రాత్రి నాటకంలో చీమకుర్తి ఏయే పద్యాలలో ఎక్కడెక్కడ తప్పులు పాడాడో చాలాసేపే చర్చ జరిగింది. పదాల యొక్క అర్థం, పద్యం యొక్క పరమార్థం తెలియకుండా పాత్రధారణ చేస్తే అలానే ఉంటుంది అని ఒక్కొక్కళ్ళు ఒక్కొక్క శంకరశాస్త్రిలా చీమకుర్తిని ఆడిపోసుకున్నారు. ఏది ఏమైనా వాడిలో ఒక గమ్మత్తుందిరా అని రామసుబ్బయ్య తాత చీమకుర్తి చేసే మాజిక్‌ను వివరించాడు. అభినయం చీమకుర్తికున్న ప్రత్యేకత అనీ.... ఆ అభినయంలో కూడా తనదైన ఒక స్టైల్ అతను సృష్టించుకున్నాడని తాతయ్య అంచనా! అదంతా గతం.

పన్నెండు దాటింది. చీమకుర్తి ఇంకా రాలేదు. మధ్యాహ్నం ఒంగోలులో బయలుదేరిన మనిషి మూడింటికల్లా చిలకలూరిపేట చేరుకోవాలి. అలాంటిది అర్ధరాత్రి పన్నెండు దాటినా మనిషి పత్తా లేడు అని జనం గుసగుసలు. ఆ కొడుకూ ~~ఈ~~ కొడుకూ అని, తాగి ఎక్కడ పడిపోయాడో అని తిట్లు. విసుగు. ప్రతివాడూ విసుక్కునే వాడే గానీ వెధవ నాటకం అని ఇంటికిపోయినవాడు ఒక్కడూ లేడు. ఎప్పటికైనా రాకపోతాడా పాడకపోతాడా అన్నట్లు నాటకం మొదలుపెట్టారు మాలపల్లి మోతుబర్లు. సీను ముగిసింది గానీ చీమకుర్తి చేరుకోలేదు. అదిగో వచ్చేస్తున్నాడూ ఇదిగో వచ్చేస్తున్నాడని గోల కొనసాగింది తప్ప ఆయన వచ్చిందీ లేదు స్టేజీ ఎక్కిందీ లేదు.

ఇదంతా చూస్తుంటే ఎనభై మూడులో ఎన్టీఆర్ చైతన్యరథం ఎక్కి ఊళ్ళ



మీద పడి తిరుగుతున్నప్పటి వాతావరణం కళ్ళ ముందు కదలాడింది. కళాకారుడు నచ్చాలే గానీ కళ్ళు కాయలు కాచేదాకా ఎదురుచూడడం తెలుగు ప్రజల బలహీనత అనిపించింది.

ఈలోపు మా నాన్న వాళ్ళతో వీళ్ళతో మాట్లాడి లేటెస్ట్ అప్‌డేట్స్‌తో వచ్చాడు. వాస్తవానికి చీమకుర్తి ఒంటిగంటకే ఒంగోలులో బయల్దేరాడట. కానీ చీమకుర్తి వస్తున్నాడని తెలిసి ఒంగోలు, చిలకలూరిపేట మధ్యలోని చాలా ఊళ్ళలో అభిమానులు ఆపడం, ఆయనకు ఎంతో ఇష్టమైన నాటుసారాతో ఆతిథ్యం ఇవ్వడం, మీ ఋణం ఏమిచ్చి తీర్చుకోగలను అంటూ చీమకుర్తి కన్నీరు మున్నీరై వాళ్ళ కోసం నాలుగు పద్యాలు పాడి, ప్రజాబాహుళ్యాన్ని పరవశింపజేసి మరలా బయల్దేరడం.... ఇదీ జరుగుతున్నదని చెప్పాడు. అలా అంచలంచలుగా ఊళ్ళు దాటుకుంటూ బాటలు విడిచీ పేటలు గడిచీ నాగేశ్వరరావు ఒక అరగంట క్రితమే చిలకలూరిపేటకు చేరుకున్నాడని చెప్పుకొచ్చాడు. ఒకవేళ వచ్చినా వేదిక ఎక్కగలడా? ఎక్కినా పాడగలడా? తెలియదు. పద్యనాటకం పత్తిపంట లాంటిది. దేనికీ గ్యారెంటీ ఉండదు.

అప్పటికే తెల్లవారుజాము మూడు గంటలయింది. వాడొచ్చినప్పుడు లేద్దాంలే అని అక్కడే కటిక నేలమీదనే చాలామంది ముసలీ ముతక నిద్రలోకి జారుకున్నారు. 'ఇక బయల్దేరదాం' అని నాన్న కూడా చాలాసార్లు అన్నాడు. ఇంతలో చీమకుర్తి వచ్చాడు. ఒక్కసారిగా కలకలం మొదలయింది. తప్పిపోయిన పసిపాప దొరికిన తల్లిలా హార్మోనియం ఆనందంతో పరవళ్ళు తొక్కసాగింది. నిద్రమత్తులో తూగిపోతున్న ఊరు మొత్తం ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచింది. క్రిస్మస్ కాలపు తెల్లవారుజాము అప్పుడప్పుడే మెల్లగా ఒళ్ళు విరుచుకుంటున్నది. ఈలలు, చప్పట్లు, వేదిక చుట్టూ తొక్కిస లాటల నడుమ ఒక బక్క ప్రాణం, ఒక పొట్టిజీవి వినమ్రంగా రెండు చేతులూ జోడించి నమస్కరిస్తూ వేదిక మీదకు వచ్చింది.

వారణాసి సన్నివేశం. మనిషి మాట్లాడలేకపోతున్నాడు. అడుగులు తడబడు తున్నాయి. అతని కళ్ళు చెమర్చి ఉన్నాయి. అయినా చేతులు దించలేదు. అతను పెడుతున్న నమస్కారం వెనుక ఒకటి కాదు రెండు కాదు ఎన్నెన్నో అర్థాలు నాకు గోచరమౌతున్నాయి. నన్ను క్షమించమంటున్నాయి. నేను తాగి ఉన్నాను అంటున్నాయి. ఈ ఆలస్యానికి క్షంతవ్యుణ్ణి అంటున్నాయి. నేను సరిగా పాడలేకపోయినా... ఈ మరుక్షణంలో తూలి పడిపోయినా నన్ను ప్రేమించడం మానవద్దు అని వేడుకుంటు న్నాయి. సరిగ్గా నేను అనుకున్నట్టే మాట్లాడాడాయన. "అయ్యలారా! నన్ను క్షమించండి.... బాగా అలసిపోయి ఉ న్నాను. దయచేసి వన్సుమోర్లు కొట్టకండి. ఒకటే పద్యం పదే పదే పాడలేను" అంటూ 'భక్త యోగ పదన్యాసి' అందుకున్నాడు. వరుస నాటకాలతో గొంతు అతి నీచంగా తయారయ్యింది. బొంగురు పోయింది. వణికిపోతోంది. అయినా ఏదో తెలియని మాధుర్యం ఆ ప్రాంగణమంతా అలముకుంది. పద్యం పాడడానికి అతని గొంతూ శరీరం ఏమాత్రం సహకరించడం లేదు. ఎక్కడ తూలి పడిపోతాడో అన్న భయంతో పక్కనే చంద్రమతి వేషంలో ఉన్న విజయరాజు చీమకుర్తి చేయిపట్టుకుని ఆ చేయి పట్టుకోవడం కూడా అభినయంలో భాగమే అన్నట్టు అతి సహజంగా నటిస్తున్నాడు.

అంతలో చంద్రమతి అమ్మకానికి రంగం సిద్ధమైంది. 'అయ్యలారా! కాశీపుర పౌరులారా! ఈమె నా భార్య... చంద్రమతి... ఏనాడూ పతి మాట జవదాటని పైడిమూట....' అంటూ పద్యం అందుకున్నాడు చీమకుర్తి. పద్యం ప్రారంభమైందో లేదో.... అతని కళ్ళ వెంట కన్నీటిధార ప్రవాహంలా కారిపోతున్నది. ఏడుస్తున్నాడు. ఏడుస్తూనే పద్యం పాడుతున్నాడు. కరుణ రసం కట్టలు తెంచుకుంటోంది. మధ్యమధ్యలో చూపుడువేలుతో కారుతున్న కన్నీటిని తుడుచుకుంటున్నాడు. అలా చూపుడు వేలుతో వేగంగా తుడుచుకోవడం వల్ల ఆ కన్నీటిధార వేదిక మీద పడుతోంది. కొన్నిసార్లు పక్కనే ఉన్న చంద్రమతి మీద పడుతోంది. చీమకుర్తి, విజయరాజుల కాంబినేషన్ గురించి జనం అంతలా ఎందుకు మాట్లాడుకుంటారో అప్పుడే తెలిసింది. హరిశ్చంద్రుడితో పాటు చంద్రమతి కూడా ఏడుస్తున్నది. చీమకుర్తి ఆమె భుజాలు పట్టుకుని ఆమె కన్నీరు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Yavanika**

* * *